క్లుప్తంగా

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం



వార్షికోత్సవంలో విద్యార్థులు ఉపాధ్యాయులు

పెద్దపంజాణి: మండలంలోని రాయలపేట ఎంపీపీ పాఠశాలలో బుధవారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఎంఈఓ గోపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు చదువుతోపాటు సంప్రదాయాలు నేర్చుకుని పాటించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని హెచ్‌ఎం శ్రీనివాసులు కోరారు. ఉపాధ్యాయులు వరలక్ష్మి, షబ్బీర్, పుష్పావతి పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



ప్రసాద్‌రాజు

సదుం: స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ ప్రసాద్ రాజు(ఆప్తమాలజిస్ట్) బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మదనపల్లె నుంచి బదిలీపై ఆయన ఇక్కడికి వచ్చారు. గతంలో డాక్టర్ పుష్పకుమారి మెడికల్ ఆఫీసర్‌గా వ్యవహరించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూస్తానని ప్రసాద్‌రాజు తెలిపారు.

ఫ్యాన్ల వితరణ



వైద్యాధికారికి ఫ్యాన్లు అందజేస్తున్న దాతలు

పెద్దపంజాణి: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి బుధవారం మూడు ఫ్యాన్లు వితరణ చేశారు. దాతలు బసవరాజుకండ్రిగ గ్రామానికి చెందిన శ్రీనివాసులు, కమ్మినాయునిపల్లి శంకర్‌రెడ్డి, పెద్దపంజాణి పాత్రికేయులు కలిసి వైద్యాధికారి మురళికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన దాతలను అభినందించారు.

రైతుల నుంచి లంచాలు దారుణం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు

సదుం: రైతులకు అందించాల్సిన సేవల కోసం కొందరు ప్రభుత్వ అధికారులు లంచాలు డిమాండ్ చేయడం దారుణమని జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ మాధవి అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు భూ సమస్యల పరిష్కారం కోసం రూ.లక్షలు డిమాండ్ చేయడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 11 సంవత్సరాలు అవుతున్నా ఇప్పటివరకు సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. మండలంలో సమస్యలు ఉంటే ఎంపీ నిధులతో పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వివిధ సమస్యలపై సర్పంచ్ మురళీరెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. డాక్టర్ గిరీషా, ఏఓ మాధవి, ఇన్‌చార్జి ఎంపీడీఓ హరిబాబు, వైస్ ఎంపీపీ అమరావతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలి



రంగవల్లుల నడుమ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కుప్పంరూరల్: విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పొన్నాంగూరు ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునస్వామిరెడ్డి అన్నారు. బుధవారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థినులు పాఠశాల ఆవరణలో రంగవల్లులు వేసి అందంగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మునస్వామిరెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో కష్టపడి పిల్లలను పాఠశాలకు పంపుతారని, విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాషిని, తేజస్విని, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉద్యోగ విరమణ సన్మానం



రాజేంద్ర దంపతులను సన్మానిస్తున్న టీచర్లు

పులిచెర్ల(కల్లూరు): కల్లూరు హైస్కూల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన రాజేంద్ర దంపతులకు పాఠశాల ఆవరణలో సహచర ఉపాధ్యాయులు బుధవారం సన్మానించారు. ఎంఈఓలు సిద్ధరామయ్య, పోకల తాతయ్య, హెచ్‌ఎం శ్రీవాణి, వెంకటసిద్ధులు పాల్గొన్నారు.

పింఛన్ అక్రమాలపై విచారణ

శాంతిపురం: సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ సమయంలో లబ్ధిదారుల నుంచి సిబ్బంది అక్రమ వసూళ్లు చేస్తున్నట్టు వస్తున్న ఆరోపణలపై విచారణ జరుపుతామని ఎంపీడీఓ ఏపీఆర్ కుమార్ చెప్పారు. బుధవారం ఆయన విద్య, సంక్షేమ సహాయకులతో సమీక్ష నిర్వహించారు. పెన్షన్ల ఇంటింటి పంపిణీలో 185 మంది సచివాలయ సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ వర్కర్లు, వెలుగు గ్రూపుల ప్రతినిధులు పాల్గొంటున్నారని తెలిపారు. పెన్షను సొమ్ము ఇచ్చేందుకు వసూళ్లు చేసినట్టు రుజువైతే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. వసూళ్లపై లబ్ధిదారులు ఫిర్యాదు చేయాలని కోరారు.

పదిలో మెరిసిన ప్రభుత్వ విద్యార్థులు

పలమనేరు నియోజకవర్గంలో..

పలమనేరు: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు 70శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. మండలంలోని పది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 1,236 మంది పరీక్షలు రాయగా వీరిలో 866మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఎంఈఓ లీలారాణి తెలిపారు. పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలకు చెందిన భావన 588 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఇదే పాఠశాలకు చెందిన ప్రవల్లిక 585 మార్కులతో ద్వితీయ స్థానం, కొలమాసనపల్లి హైస్కూల్‌కు చెందిన చిత్ర 573 తృతీయస్థానం దక్కించుకున్నారు. మండలంలో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన హెచ్‌ఎంలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఈ సందర్భంగా ఎంఈఓలు లీలారాణి, బాలసుందరం అభినందనలు తెలిపారు.



భావనను అభినందిస్తున్న స్థానిక విద్యాశాఖ అధికారులు

టెన్త్ ఫలితాల్లో హాస్టల్ విద్యార్థుల ప్రతిభ

పలమనేరు: పది ఫలితాల్లో పలమనేరు ఏఎస్‌డబ్ల్యూఓ పరిధిలోని ఏడు ఎస్సీ సంక్షేమ హాస్టళ్లల్లో మొత్తం 60మంది బాలబాలికలు పరీక్ష రాయగా వీరిలో 27మంది ఉత్తీర్ణత సాధించినట్టు ఏఎస్‌డబ్ల్యూఓ హైమవతి తెలిపారు. రాయలపేట బాలికల హాస్టల్‌కు చెందిన మహాలక్ష్మి 578 మార్కులను సాధించి టాపర్‌గా నిలిచింది. అదేవిధంగా పలమనేరు బీసీ హాస్టల్‌లో మొత్తం 24మంది టెన్త్ పరీక్షలు రాయగా వీరిలో 16మంది ఉత్తీర్ణత సాధించి 67శాతం ఫలితాలను నమోదు చేసినట్టు హాస్టల్ వార్డెన్ సోమసుందర్‌రెడ్డి తెలిపారు. 553 మార్కులతో రాకేష్ యాదవ్ టాపర్‌గా నిలిచాడని పేర్కొన్నారు. ఇందుకు కారణమైన విద్యార్థులకు సంబంధిత హాస్టళ్ల వార్డెన్లు అభినందనలు తెలిపారు.



మహాలక్ష్మి



రాకేష్ యాదవ్

వి.కోటలో..

వి.కోట: మండలంలో 1,088 మంది పరీక్షలకు హాజరు కాగా 626 మంది ఉత్తీర్ణులై 57.54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. శ్రీ చైతన్య టెక్నో హైస్కూల్ విద్యార్థి లక్ష్య 589 సాధించి మండల టాపర్‌గా నిలిచింది. ఇక ప్రభుత్వ బాలికల పాఠశాలకు చెందిన రితిక 584 మార్కులు సాధించి మండలంలో టాపర్‌గా నిలవగా, చింతల ఎల్లాగరం ప్రభుత్వ పాఠశాలకు చెందిన నిర్మల 571 మార్కులు సాధించి రెండవ స్థానంలోను, పడిగలకుప్పం ప్రభుత్వ పాఠశాలకు చెందిన చైత్ర 566 మార్కులు సాధించి మూడవ స్థానంలో నిలిచిందని ఎంఈఓ పేర్కొన్నారు.



రితిక



లక్ష్యకు సన్మానం

బైరెడ్డిపల్లె మండలంలో..

బైరెడ్డిపల్లె: మండలంలోని 13 జెడ్పీ ఉన్నత పాఠశాలలతో పాటు ఒక ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి పరీక్షలకు 721 మంది విద్యార్థులకుగాను 482 మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు వేణుగోపాల్‌రెడ్డి, సుబ్రమణ్యం తెలిపారు. మండల టాపర్‌గా మోడల్ పాఠశాలకు చెందిన కౌశిక్ (585)మార్కులు, కె.భానుప్రియ (584) మార్కులు, కడపనత్తం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన సుప్రియ (582) మార్కులు సాధించారు. అలాగే కమ్మనపల్లె గురుకుల పాఠశాలకు చెందిన వి.మంజుల (590) మార్కులు, ఎం.చందు (590) మార్కులు సాధించారు. బైరెడ్డిపల్లె అగస్త్య పబ్లిక్ స్కూల్ విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎంపీపీ మొగసాల రెడ్డెప్ప విద్యార్థులను అభినందించారు.



కౌశిక్ భానుప్రియ సుప్రియ మంజుల చందు

పెద్దపంజాణి మండలంలో ...

పెద్దపంజాణి: మండలంలో 70.27 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి గోపాల్ రెడ్డి తెలిపారు. మండలంలోని 14 ప్రభుత్వ పాఠశాలల నుంచి పరీక్షలు రాసిన 656 మందిలో 461 ఉత్తీర్ణులయ్యారని పేర్కొన్నారు. శంకర్రాయలపేట మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలికల సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థిని ఎం.సుమశ్రీ 587 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. ఎస్.గంగోత్రి 583(శంకర్రాయలపేట జెడ్పీ ఉన్నత పాఠశాల) మార్కులతో ద్వితీయ, ఏ.హరిహరకుమార్, ఆర్.లేఖన 581(శంకర్రాయలపేట జెడ్పీ ఉన్నత పాఠశాల) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచారు. అదేవిధంగా పలమనేరు పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ (బాలికలు) రాయలపేట వసతి గృహానికి చెందిన విద్యార్థిని కె. మహాలక్ష్మి 578 మార్కులతో ప్రథమ స్థానం సాధించినట్లు వార్డన్ కుసుమకుమారి తెలిపారు.



సుమశ్రీ గంగోత్రి హరిహరకుమార్ లేఖన మహాలక్ష్మి

కుప్పం నియోజకవర్గంలో..

కుప్పం: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కుప్పం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. మండలంలో 27 ఉన్నత పాఠశాలలు ఉండగా 1,355 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగా ఫలితాల్లో 765 మంది ఉత్తీర్ణత సాధించారు. గరిగచినేపల్లి పాఠశాల విద్యార్థిని శ్రావణి (586), వి.వెన్నెల (586) మార్కులు సాధించి మండలంలో ప్రథమ స్థానంలో నిలిచారు. అదేవిధంగా అడవిబూదుగూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థిని హారిక (584) మార్కులతో ద్వితీయ స్థానం, పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థిని గగన (564), వసనాడు పాఠశాల అర్జున్ (576) మార్కులతో ప్రథమ స్థానాల్లో నిలిచారు. మండలంలో 56శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా బాలికలు మొదటి స్థానంలో ఉన్నారు.



శ్రావణి



వెన్నెల



హారిక

కుప్పం పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

కుప్పంరూరల్: పదో తరగతి ఫలితాల్లో కుప్పం పబ్లిక్ స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబర్చినట్లు చైర్‌పర్సన్ శాంతా తెలిపారు. కిరణ్‌కుమార్ 586, అక్షర 580, రుచిత 579 మార్కులు సాధించినట్లు ఆమె చెప్పారు. 550కి పైగా 18 మంది విద్యార్థులు, మరో 16 మంది 500లకు పైగా మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు. ప్రతిభ చూపిన విద్యార్థులను సీఈఓ సాగర్‌రాజ్, ప్రిన్సిపల్ దమయంతి అభినందించారు.



కిరణ్‌కుమార్



అక్షర



రుచిత

శాంతిపురం మండలంలో..

శాంతిపురం: మండలంలోని 19 ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతి పరీక్షలు 705 మంది రాయగా 405 మంది ఉత్తీర్ణత సాధించారు. కడపల్లి ఏపీ గురుకుల పాఠశాల నుంచి అత్యధికంగా 81.58 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, కొలమడుగు జెడ్పీ ఉన్నత పాఠశాల నుంచి 7 గురు పరీక్ష రాయగా ఒక్కరు మాత్రం పాసయ్యారు. దీంతో అత్యల్పంగా 14.29 శాతం ఉత్తీర్ణత శాతం నమోదైంది. ఏపీ మోడల్ స్కూలు విద్యార్థిని కేఆర్ ఇంద్రజ 567 మార్కులతో మండల టాపర్‌గా నిలిచింది. కెనమాకులపల్లి, రాళ్లబూదుగూరు జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు గుణశ్రీ, స్పందన 563 మార్కులు సాధించారు.

గుడుపల్లె మండలంలో..

గుడుపల్లె: మండలంలో 54 శాతం ఉత్తీర్ణత వచ్చిందని ఎంఈఓ శ్రీదేవి తెలిపారు. మండలంలో 11 జెడ్పీ ఉన్నత పాఠశాలలు, మోడల్ స్కూల్, కస్తూర్బా గురుకుల పాఠశాలలకు సంబంధించి 576 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో 126 మంది విద్యార్థులు మాత్రం ఉత్తీర్ణత సాధించారు. ఇందులో స్వప్న 567 మార్కులు, శిరీష 564, బీఆర్ కుష్వంత్ 560 మండలంలో టాపర్లుగా నిలిచారన్నారు.

పుంగనూరు నియోజకవర్గంలో..

చౌడేపల్లె: పది పరీక్ష ఫలితాల్లో మండలంలో 64.94 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ కేశవరెడ్డి బుధవారం తెలిపారు. ఏ.కొత్తకోట ఉన్నత పాఠశాల విద్యార్థిని జి.లిఖిత 580 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచిందన్నారు. ద్వితీయ స్థానం చౌడేపల్లె ఉన్నత పాఠశాలకు చెందిన జి. భవ్యశ్రీ, జి.భువనేశ్వరి 579 సాధించారు. తృతీయ స్థానం పుదిపట్ల పి.జశ్విత, సీడీ మనోజ్ 577 మార్కులు సాధించినట్లు ఎంఈఓ తెలిపారు. కాగా మండలంలోని ఏ.కొత్తకోటలో 82.76 శాతం, మేకలచిన్నేపల్లెలో 78.95, దాదేపల్లెలో 83.33, కాటిపేరిలో 82.61, పుదిపట్లలో 67.16, పరికిదొనలో 68.42, మఖ్రి మాకులపల్లె 81.82, చారాల 62.86 కాగా చౌడేపల్లె ఉన్నత పాఠశాల 32.06 శాతం ఫలితాలు వచ్చాయి. విజయవాణి ప్రయివేటు పాఠశాల విద్యార్థులు 83.85 శాతం ఉత్తీర్ణత సాధించారు.ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు, ఉపాధ్యాయ బృందంకు ఎంఈఓ అభినందించారు.



లిఖిత



భవ్యశ్రీ



భువనేశ్వరి

పులిచెర్లలో మండలంలో..

పులిచెర్ల(కల్లూరు): పులిచెర్ల మండలంలో 54.49 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు సిద్ధరామయ్య, తాతయ్య తెలిపారు. మొదటి మూడు స్థానాల్లో కల్లూరు హైస్కూలు విద్యార్థులు హెచ్‌ఎస్ కుష్విహాజ్ 587, రెండవ స్థానంలో జేఎస్ షబీ హాఫిర్‌దాస్, 576 మార్కులు, ఎస్.అఫాన్ 563 మార్కులతో తృతీయ స్థానం సాధించారు.



కుష్విహాజ్



షబీ హాఫిర్‌దాస్

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: రొంపిచెర్ల మోడల్ స్కూల్‌లో చదువుతున్న వి.రిషిత 585 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచారు. భరత్‌కుమార్ నాయుడు 578 మార్కులు, మేఘనాథ 562, రెడ్డి హర్షద్ 560, కేజీబీవీ పాఠశాలలో సి.సాయిప్రియ 549, కె.సంగీత 541 మార్కులు సాధించారు. అలాగే రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో జోయ 565 మార్కులు సాధించారు. మండలంలో 58.11శాతం ఫలితాలు సాధించినట్లు ఎంఈఓ ఇందిర తెలిపారు. మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ఎంఈఓ ఇందిర, శ్రీనివాసులు, ప్రిన్సిపల్ సరళ, కేజీబీవీ ప్రత్యేక అధికారి సుజాత, బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీదేవి, సహచర విద్యార్థులు అభినందించారు.



రిషిత



భరత్‌కుమార్‌నాయుడు

సదుం మండలంలో..

సదుం: మండలంలో 88 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ–2 దామోదర తెలిపారు. 235 మంది విద్యార్థులు హాజరు కాగా 207 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. బూరగమందలో 83 శాతం, చెరుకువారిపల్లె 52 శాతం, పాలమంద, ఎంజేపీ గురుకుల పాఠశాలలో వంద శాతం, సదుంలో 86 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు.

గురుకుల ప్రతిభ

స్థానిక ఎంజేపీ గురుకుల పాఠశాలలో పదో సారి వందశాతం ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. పాఠశాల విద్యార్థులు సుదర్శన్ 582 మార్కులు, వినయ్ 581, రెడ్డి ప్రసాద్ 577, పవన్‌కుమార్ 576, మధు, అన్విద్ 575 మార్కులు సాధించారని చెప్పారు.



సుదర్శన్

పుంగనూరు మండలంలో..

పుంగనూరు: మండలంలో 69 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓలు చంద్రశేఖర్‌రెడ్డి, రెడ్డెన్నశెట్టి తెలిపారు. బసవరాజ హైస్కూల్‌లో 61, బాలికల ఉన్నత పాఠశాల 72, అడవినాథనకుంట 80, బండ్లపల్లె 65, చంద్రమాకులపల్లె 71, ఈడిగపల్లె 46, గూడూరుపల్లె 75, పూజగానిపల్లె 88, వనమలదిన్నె 66శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.అలాగే కొత్త యిండ్లు 68, మేలుపట్ల 77, నాగపాళ్యం 71, కేజీబీవీ మైనార్టీ 84 శాతం, ఏపీ మోడల్ స్కూల్ 68 శాతం, జెడ్పీ ఉర్దూ 63, ఉర్దూ ఇస్లాం నగర్ 46 శాతం, ఎన్‌ఎస్ పేట ఉర్దూ స్కూల్ 63శాతం, ఏపీటీడబ్ల్యూఆర్ బాలికలు పుంగనూరు 67 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు. విద్యార్థులను టీచర్లు అభినందించారు.

ఉరుసు ఏర్పాట్ల పరిశీలన

పుంగనూరు: పట్టణంలోని చెరువు కట్టపై వెలసిన సయ్యద్ నూర్‌షావల్లి బాబా వారి ఉరుసు ఈనెల 25 నుంచి 27వ తేదీ వరకు నిర్వహించనున్నారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, కమిషనర్ మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు ఉరుసు ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా ఎన్‌ఎస్ పేట కళాశాల మైదానం, చెరువు కట్టపైన, దర్గా ప్రాంతంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చెర్మన్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఎంతో వైభవంగా నూర్‌షావళి బాబా ఉరుసు ఎంతో వైభవంగా జరుగుతుందన్నారు. ప్రజలందరూ పాల్గొని ఉరుసును జయప్రదం చేయాలని ఆయన కోరారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్, కమిషనర్

పదిలో సత్తాచాటిన ప్రైవేటు స్కూళ్లు

పలమనేరు: బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాల్లో పట్టణంలోని వాణి విద్యాశ్రమమ్‌కు చెందిన స్పందన 595 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచిందని పాఠశాల హెచ్‌ఎం ప్రసాద్ తెలిపారు. ఇదే పాఠశాలకు చెందిన యువర్ధ 593, ప్రణతి 590 సాధించారు. వీరంతా సామాన్య రైతు కుటుంబాలకు చెందిన వారేనని ఆయన తెలిపారు. స్థానిక శారదా ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన అఫికా కొన్జైన్ 594 మార్కులు సాధించగా శ్వేతశ్రీ 588, లాస్య 587, లీనశ్రీ 581 మార్కులు సాధించినట్టు నిర్వాహకులు కృష్ణారెడ్డి తెలిపారు. పాఠశాలలో వంద శాతం ఫలితాలను సాధించినట్టు పేర్కొన్నారు.



స్పందన



అఫికాకొన్జైన్

● నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్దిరెడ్డి



నూతన వధూవరులను పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆశీర్వదించారు. రొంపిచెర్ల మండలం బండకిందపల్లెకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత ఊటుకూరి పెద్దరెడ్డెప్పరెడ్డి కుమార్తె సాత్రికరెడ్డి, పీలేరు మండలం ఎర్రగుంటపల్లె పంచాయతీ ముడుపుల వేములవారిపల్లెకు చెందిన భక్తవత్సలరెడ్డి కుమారుడు హేమంత్‌కుమార్‌రెడ్డికి బుధవారం జరిగిన వివాహ కార్యక్రమానికి ఆయన హాజరై ఆశీర్వదించారు. - రొంపిచెర్ల

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

పలమనేరు: పట్టణ సమీపంలోని కోర్టులో మే 10న జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని పలమనేరు జూనియర్ సివిల్ జడ్జి లిఖిత తెలిపారు. స్థానిక కోర్టులో బుధవారం ఆమె కోర్టు పరిధిలోని పోలీసులు, న్యాయవాదులతో సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గం కాబట్టి కక్షిదారులు అనవసరమైన పంతాలకు పోకుండా కేసులను రాజీ చేసుకుని శాంతిపూర్వకంగా ఉండేలా జీవించాలన్నారు. కక్షిదారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.



మాట్లాడుతున్న జడ్జి లిఖిత

ముగిసిన గంగజాతర

చౌడేపల్లె: చిట్రెడ్డిపల్లెలో బుధవారంతో గంగజాతర ముగిసింది. మంగళవారం రాత్రి అమ్మవారిని రెడ్డివారి ఇంటి వద్ద తయారుచేసి అలంకరించి ఊరేగింపుగా చాకలవారి ఇంటికి తీసుకెళ్లారు. అక్కడ సంప్రదాయరీతిలో కల్యాణోత్సవం జరిగింది. అనంతరం అమ్మవారిని నడివీధిలో కొలువుదీర్చి ప్రజలకు దర్శనభాగ్యం కల్పించారు. బుధవారం అమ్మవారికి పూజల చేసి వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండి జంతు సంపద అభివృద్ధిచెందాలని పూజలు చేశారు.



ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణం

గుడుపల్లె: మండలంలోని ఓఎన్ కొత్తూరు పంచాయతీ తల్లిఅగ్రహారం జెడ్పీఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో కేవలం 27 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇందుకు ఉపాధ్యాయుల నిర్లక్ష్యమే కారణమని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన చెందుతున్నారు. బుధవారం వెలువడిన పదో తరగతి పరీక్ష ఫలితాలు వెలువడగా తల్లిఅగ్రహారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో ఆరుగురు మాత్రమే ఉత్తీర్ణత సాధించగా 16 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. ఈ గ్రామం అటవీ ప్రాంతానికి సమీపంలో.. తమిళనాడు సరిహద్దులో ఉండడంతో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాప్ అవుట్‌గా మారే అవకాశం ఉంది. అయితే ఈ స్కూల్ పర్యవేక్షణకు ఉన్నతాధికారులు ఎవరూ వెళ్లకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్టానుసారంగా వ్యవహరించారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలకు బస్సు సౌకర్యం కూడా సరిగా లేకపోవడంతో ఉపాధ్యాయులు ఇష్టం వచ్చినప్పుడు రావడం.. పోవడం చేశారన్నారు. గ్రామానికి పాఠశాల దూరంగా ఉండడంతో తాము కూడా అటు వైపు వెళ్లలేని పరిస్థితి అని అందువల్లే విద్యార్థులు ఫెయిల్ అయ్యారని, కేవలం 27 శాతం ఉత్తీర్ణత సాధించారని తల్లిదండ్రులు ఆవేదన చెందారు.

ఉగ్ర దాడిపై నిరసన

పలమనేరు: కశ్మీర్‌లోని పెహల్‌గామ్‌లో హిందువులను హతమార్చిన టెర్రరిస్ట్ చర్యలకు నిరసనగా పట్టణంలోని హిందూ సంఘాలు, వీహెచ్‌పీ, ఆర్‌ఎస్‌ఎస్, బీజేపీ, కూటమి నేతలు బుధవారం రాత్రి స్థానిక టవర్‌క్లాక్ వద్ద మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరాలని మౌనం పాటించారు.



నిరసన తెలుపుతున్న హిందూ సంఘాలు

సారా కేసులో ఇద్దరికి రిమాండ్

కుప్పంరూరల్: సారా విక్రయిస్తున్న ఇద్దరి పట్టుకుని కోర్టులో హాజరు పరచగా నిందితులకు రిమాండ్ విధించినట్లు కుప్పం ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ నాగరాజు తెలిపారు. బుధవారం కుప్పం మండల బ్రహ్మదేవరచేన్లు గ్రామంలో దాడులు నిర్వహించగా సారా విక్రయిస్తున్న అదే గ్రామానికి చెందిన తిరుపతి, వీర్నమల గ్రామానికి చెందిన గోవిందన్ నుంచి 35 లీటర్ల సారా స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. వీరిని పలమనేరు కోర్టుకు తరలించగా మెజిస్ట్రేట్ ఇద్దరు నిందితులకు 15 రోజుల రిమాండ్ విధించినట్లు ఆయన చెప్పారు. వీరిద్దరికి సారా సరఫరా చేసిన మరో నిందితుడు రాజేంద్ర పరారీలో ఉన్నట్లు తెలిపారు. దాడుల్లో ఎస్‌ఐ మోహన్, సిబ్బంది ఉన్నారు.



నిందితుల అరెస్ట్ చూపుతున్న ఎక్సైజ్ సిబ్బంది

త్వరలో కుంకీ ఏనుగుల రాక

పలమనేరు: కౌండిన్యలోని ముసలిమడుగు వద్ద నిర్మిస్తున్న ఎలిఫెంట్ ప్రాజెక్టుకు త్వరలో మైసూరు నుంచి శిక్షణ పొందిన కుంకీ ఏనుగులు రానున్నాయని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. ఆమేరకు ఇక్కడ జరుగుతున్న పనులను బుధవారం ఆయన అటవిశాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, సిబ్బంది, ఎలిఫెంట్ ట్రైనర్లు పాల్గొన్నారు.



ఫారెస్ట్ అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వాహనాల వేలం

పలమనేరు: పలమనేరు ఎక్సైజ్ శాఖ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈనెల 30న స్థానిక ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు సీఐ భాగ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల వారు ఇందులో పాల్గొనాలని సూచించారు.